# ‘ఏకాదశి మహాత్మ్య’

శ్రీ కె. యస్. ఆర్. దేవిగారు.

“ఇదుగో...”

“ ........”

“నిన్నే...”

“.........”

“ఏయ్...”

“ఆ ఎందుకు......”

“ఇల్లారా ఒకమాటు”

“...............”

“ఓయ్ ఇల్లారమ్మన మంటూంటే”

“ఎందుకూ”

“అబ్బ నిన్నుగాదు పిలుస్తా...”

“ఆ పిలుస్తేవచ్చాగా. ఎందుకు? త్వరగాచెప్పండి”

“కొంచెం కాఫీ చేసివ్వు. బ్రాడ్వే వెళ్లిరావాలి”

“దీనికా యింత అరుపు. అదో మునిగిపోయినట్లు ఏయ్, ఒసే, ఇష్అని వాకిట్లోంచే అరుస్తున్నారు! నేనేమైనా మీకళ్లకు జంతువుమాదిరి కనుపిస్తున్నానా. కుక్కల్ని పందుల్ని పిలిచినట్లు, ఇష్, అష్ అని అంటారు. చేతనైతే సరిగా పిలిచేది లేకపోత్తే మాట్లాడకుండా ఊరుకునేది. కాని ఈదఫా ఇష్, అష్ అంటే మటుకు నే నూరుకునేదిలేదు.”

“అబ్బో చాలాదాకా వుందే, సరేకాని కాసిని కాఫీనీళ్లు నా మొహానపోస్తే నా ఖర్మాన నే పోతాగా. అర్జంటుగా వెళ్లవలసిన పనుంది.”

“ఉండండి మడిగట్టుకున్నానే, ఇవ్వాళిటికి కాస్త మీరే చేసుకొండురూ విసిగించక.”

“నీ మడీ సరే నేనూసరే ప్రొద్దస్తమానము నీటిలోవేసినా, నిప్పులోవేసినా చెక్కుచెదరని ఒక మురికిగుడ్డ కట్టుకొని వంటయింట్లో పడుంటావు. ఇదెక్కడి దానివి దొరికావోగాని ఎప్పుడూ మడిమడియని ఏడుస్తావు. ఎక్కడైనా యింతపాపం వుందా! లే చప్పున కాఫీ తయారుకావాలి.”

“ఏమిటండీ మీ పట్టే మీకు కొంచెము యివ్వాళిటికి చేసుకోమంటేను. మడిగట్టుకున్నాకదా ఇప్పుడెల్లా చేసివ్వటం. అందులో ఇవ్వాళ ఏకాదశి శుక్రవారం ప్రొద్దుటనుంచి పచ్చి మంచినీళ్లైనా త్రాగలేదు. పోనీ, కొంచెం తులసి నీళ్లైనా గొంతులో పోసుకో వద్దామరి.”

“ఆకలి మండిపోతోంది. నీ ఏకాదశివ్రతం తర్వాత చూసుకోవచ్చులే. ముందు నాసంగతి తర్వాతనే పుణ్యము పాపమూను.”

“నాల్గుసార్లు కాఫీహోటలుకు కిల్లీదుకాణానికి తిరిగివచ్చినాగాని ఇల్లా తొందరపడతారేం హోటలులో కాఫీ ఐపోయిందన్నారా.”

“సరిసరి. కాస్త నీ ఉపన్యాసం కట్టిపెట్టి కొస్త కాఫీ యిద్దూ. నిన్నుమటుకు ఎవరువొద్దన్నారు. తింటానంటే మహారాజులాగ తెప్పించిపెడతా... అప్పిగా! నాయుడు హోటలునుంచి ఒక బేడా ఉల్లిపాయ పకోడీలుతేగా మీ అమ్మగార్కి”

“ఈ మాటలు చాలు; ఆ మాలకూడు నాకుగూడ ఎందుకు నన్నిట్లా బ్రతుకనీయండి. చాలు.”

“ఏ మాలవాళ్లోగాదు. మన అప్పిగాడేగా! ఓరి అప్పిగా. నిన్నుగాదురా పిల్చేది...”

“...............”

“మీ అమ్మగారికి ఏవాసనాలేని వుల్లిపాయ పకోడీలట నాయుడు హోటలునుంచి తేరా. ఇంద డబ్బులు

“ఏమిటండీ మీసరసం. ఈ వుల్లిపాయలు ఆ వుల్లిపాయలు తింటామని అప్పిగాడు ఊరంతా ఏకటానికా వాడి ఎదుటా మీ ప్రతాతం వెళ్ల గ్రక్కటం? బాగుంది అంత తెలియకుంటే ఎల్లాగండీ. ఇవ్వాళ వాణ్ణి రానీయండి ఏమిచేస్తానో.”

*　　　*　　　*

"బాబయ్యా ఇదుగోనండి పకోడీల పొట్లం."

"నాకెందురా మీ అమ్మగారికివ్వు"

"అమ్మా పకోడీలు"

"వెధవా. నీమొగాన వేసుకో. మీ అయ్య చెప్పటం నీవు తేవటము. నే నెప్పుడైనా ఉల్లిపాయలుగాని పకోడీలుగాని తింటం చూసావూ! పో అవతలకు; ఇకనుంచి మాయింట్లో అడుగుపెట్టకు. ఇదుగో నీకు రావలసిన మూడురూపాయలు."

"అమ్మా, నేనేంచేశాను తల్లీ!"

"పోపోవెధవా, యింకా వాగుతావు"

'ఇదిగో కొంచెంశాంతించు. నామీదకోపంఅంతా వాడిమీద విరుచుకు పడటం ఎందుకు? అంత ఆకలివేస్తుంటే ఏకాదశి ఉండటం ఎందుకు? సరే ఇప్పటికైనా కొంచెం కాఫీ ఇస్తావా."

"ఆమాట మరిచిపోరుగదా. ఇప్పుడేమి కాఫీ? మీకేం ప్రొద్దు తెలియటంలేదు గాబోలు. పదకొండుగంటలు కావచ్చింది భోజనానికి లేవండి. మీకుపెట్టి కాస్తపళ్లు తింటాను."

ఆరే అప్పుడే పదకొండయిందేమో అని ఆశ్చర్యం వేసింది. మా ఆవిడ ఏకాదశి మడిగాదుగాని నాకు కాఫీకు ఏకాదశి అయింది. ఇట్లాంటి వెన్నో మాయింట్లో సాధారణంగా జరుగుతూవుంటాయి. అన్నిటికంటే కష్టమయిన సంగతేమిటంటే అప్పిగాడికి ఉద్వాసన. ఆ రోజు మొదలు అప్పిగాడు మాకంటబడితే ఒట్టు; కాని మీ కెక్కడైనా కనుపిస్తేమాత్రం కొంచెం తెలియచేయండేం మీకు పుణ్యముంటుందిగాని.—


# అయఃకాంతద్రావకం



ధాతువృద్ధికి సేవింపదగినది ద్రావకము ఇనుము. ఇనుము తిన్నవారికి నీరసము, ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. కావున దీనిని సేవించుటచే భీమబలము సిద్ధించును.

ద్రావక సేవనమువలన గలుగు గుణములు.

ఉష్ణముచే వెంట్రుకలు రాలుకుండ ఆగును, కాలుచేతులు, కండ్లమంటలు పోవును, ముఖమునకు తేజస్సునిచ్చును, వాతమును, ఉష్టమును పోగొట్టును, కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పును పోగొట్టును ఆకలిని జీర్ణశక్తిని కలిగించును. సడలిన నరములకు సత్తువ జేయును. గుల్మము, గుండెనొప్పి కలవారు ఈ అయఃకాంత ద్రావకమును 8 రోజులు సేవించిననే జాలును. ధాతుపుష్టి లేని వారు 40 రోజులు సేవించిన జాలును.

(అర్ధ మండలం) 20 రోజులకు మందు 1-0-0.

(1 మండలం) 40 రోజులకు వచ్చుమందు 1-12-0.

ఆర్య బుక్‌డిపో,

తిరువళ్ళిక్కేణి, మదరాసు.